ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 10-1-2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గణతంత్ర దినోత్సవం నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
2. ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి పలు చర్యలు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
3. ఫార్ములా –ఈ రేసు కేసుకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ హెచ్ ఎండీఏ చీఫ్ ఇంజీనిర్ బీ ఎల్ ఎన్ రెడ్డి ఈ రోజు అవినీతి నిరోధక అధికారుల ముందు హాజరయ్యారు.
4. సూర్యాపేట జిల్లాలో ఈ తెల్లవారుజామున ఖమ్మం- హైదరాబాద్ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, మరో 16 మంది తీవ్రంగా గాయపడ్డారు.

**కలెక్టర్ల సమావేశం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పాల్గొంటున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు.. లబ్దిదారుల జాబితా ల తయారీ పై చర్చ కొనసాగతోంది. జనవరి 26 న రిపబ్లిక్ డే నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి నిర్ణయించారు.

**SDP**

---

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఆదివాసీ ప్రాంతాల్లో రహదారులు, రవాణా, సాగు, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చర్యలు

తీసుకోవాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కొమురం భీమ్ వర్ధంతి, జయంతులను అధికారిక ఉత్సవంగా నిర్వహిస్తామని ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని వారికి హామి ఇచ్చారు. ఆదివాసీలకు మాతృ భాషలో విద్యను అందించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థుల పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ ను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

**PN**

----------------------------------------------

**ACB**

ఫార్ములా –ఈ రేసు కేసుకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ హెచ్ ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీ ఎల్ ఎన్ రెడ్డి ఈ రోజు అవినీతి నిరోధక అధికారుల ముందు హాజరయ్యారు. ఈ కేసులో హెచ్ ఎం డీ ఏ నుండి నిధులు విదేశీ సంస్థకు బదిలీ అయిన దానిపై ఏ సీ బీ దర్యాప్తు జరుపుతుంది. ఎ సీ బీ నమోదు చేసిన ఎఫ్ ఐ ఆర్ లో బీఎల్ ఎన్ రెడ్డిని మూడవ నిందితుడిగా చేర్చారు. ఇప్పటికే ఏ సీ బీ మాజీ మంత్రి కె. తారక రామారావు, ఐ ఎ ఎస్ అధికారి అరవింద్ ను ప్రశ్నించింది. కాగా తన ప్రమేయంతోనే నిధులు విదేశీ సంస్థకు బదిలీ అయినట్లు కె. తారక రామారావు చెప్పినట్లు సమాచారం.

**SHANKAR**

--------------------------------------------

**కరీంనగర్ జిల్లా**

భూసేకరణలో ఇబ్బందుల వల్లనే రాష్ట్రంలో చేపట్టిన రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిపై నేడు సంబంధిత అధికారులతో కేంద్రమంత్రి సమీక్షించారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ ను, తీగలగుట్టపల్లి ఆర్వోబీ, కొత్తపల్లి స్టేషన్ నిర్మాణ పనుల పురోగతిని మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్కీం కింద దేశ వ్యాప్తంగా 1350 స్టేషన్స్ ని ఆధునీకరిస్తోందని, కరీంనగర్ స్టేషన్ ను కూడా అందులో చేర్చినందుకు మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.

**పిటిసి కరీంనగర్**

---------------------------------

**WORKSHOP**

సంక్రమించని వ్యాధుల పై రెండు రోజుల జాతీయ వర్క్ షాపు ను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వంతో నిర్వహించింది. ఈ సందర్భంగా ద్వితీయ చికిత్స స్థాయిలో ఆరోగ్య కేంద్రాల బలోపేతం వ్యాధి నిర్ధారణ కార్యక్రమాల కోసం తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విదానాలపై ప్రధానంగా చర్చించారు.

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు తమ ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ సంక్రమించని వ్యాధులను గుర్తించి నివారణకు చర్యలు చేపట్టడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ సీడీ క్లీనిక్ లను టీ డయాగ్నోస్టిక్ సేవలతో అనుసంధానించడం ద్వారా వ్యాధి నిర్ధారణ మెరుగు పడుతుందని అన్నారు.

**PN**

--------------------------

**బీజేపీ అభ్యర్థులు**

త్వరలో జరగనున్న పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గానికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును ఖరారు చేసింది. నిజామాబాద్, ఆదిలాబాద,కరీంనగర్, మెదక్ టీచర్స్ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమురయ్య పేరును ఖరారు చేసింది. వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డి పేరును ప్రకటించింది. వీరి పేర్లను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధికారికంగా

ప్రకటించారు. మార్చి చివరి నాటికి ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, రఘోత్తమ రెడ్డి, నర్సిరెడ్డిల పదవీ కాలం ముగుస్తుండడంతో ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

**PN**

-----------------------------

**FUTURE CITY**

ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ సేవా రంగానికే అంకితం చేయబడుతుందని ముఖ్యమంత్రి రేవంతె రెడ్డి  అన్నారు. పర్యావరణ అనుకూల, నెట్ జీరో ఉద్గారాలతో కాలుష్య రహిత జోన్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైటెక్ సిటీలోని CII గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో ఈ రోజు జరిగిన CII నేషనల్ కౌన్సిల్ సమావేశం ప్రారంభోత్సవం సందర్భంగా తెలిపారు. సుసంపన్నమైన రాష్ట్రానికి "తెలంగాణ రైజింగ్" దార్శనిక అంశంగా ఉంటుందని, 360 కిలోమీటర్ల పొడవైన ప్రాంతీయ రింగ్ రోడ్డుతో పాటు ప్రాంతీయ రింగ్ రైల్వే కూడా ఏర్పాటు అయితే అనుసంధానత పెరుగుతుందని అన్నారు. హైదరాబాద్‌ను ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోగలిగేలా వరదలు లేని నగరంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమని అన్నారు. తెలంగాణలో డ్రై పోర్టును ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని బందర్ పోర్టుతో అనుసంధానం చేయడం ద్వారా ఆర్థికాభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

**MSL**

--------------------------------------

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

అంతరించిపోతున్న గిరిజన ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, పాతకాలపు ఆదివాసి కట్టడాలు ప్రాచుర్యంలోకి తేవడానికి గిరిజన గ్రామాలలో పర్యటిస్తున్నట్లు రైన్ వాటర్ ప్రాజెక్ట్ , స్టూడియో పంచతంత్ర బృందాల స్థాపకులు కల్పనా రమేష్ అన్నారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను సందర్శించి అక్కడున్న కోయ కళాఖండాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గిరిజనులు పాతకాలపు సంస్కృతికి సంబంధించిన కళాఖండాలను ప్రదర్శించడంతో పాటు పర్యటకులకు విక్రయించడం ద్వారా కూడా ఉపాధి పొందాలని సూచించారు.

**పీటీసీ భద్రాద్రి కొత్తగూడెం**

-----------------------------------------

**ACCIDENT**

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం గ్రామం వద్ద ఈ తెల్లవారుజామున ఖమ్మం- హైదరాబాద్ రోడ్డుపై జరిగిన ఘోర ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, మరో 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారినని సమీప ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఛత్తీస్ గడ్ నుంచి హైదరాబాద్ వస్తున్న ప్రైవేట్ బస్సు, ఆగివున్న ఇసుక లారీని ఢీకొట్టింది. పొగ మంచు, డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్న కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు భావిస్తున్నారు. ఈ

బస్సులో 32 మంది ప్రయాణిస్తున్నారు. వీరంతా హైదరాబాద్ వెళుతున్న వలుస కూలీలుగా గుర్తించారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

**PTC/SRPT**

-------------------------------

**ఆశ**

తమకు నెలసరి వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని నాణ్యమైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే  క్యాంపు ఆఫీస్ ముందు ఈ రోజు ధర్నా నిర్వహించారు. సీ ఐ టీయు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య నేతృత్వంలో ధర్నా జరిగింది. రాష్టంలో ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం తమ కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆశా కార్యకర్తకు 50 లక్షల రూపాయల బీమా వర్తింపచేయాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు.

**PTC/MBBN**

------------------------------------------

**POLICE**

రాబోయే సంక్రాంతి పండుగ కోసం తమ స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు ప్రయాణాల గురించి గురించి స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ఇళ్లకు తాళం వేసి అవసరమైతే సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని, సీసీ టీవీలను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మరింత సాయం కోసం స్థానిక పోలీస్ స్టే,న్ కు గానీ, 100 నెంబర్ కు గానీ, సైబరాబాదగ్ కంట్రోల్ రూం నెంబర్ 9490617100, వాట్సాప్ నంబర్ 9490617444కు కాల్ చేయాలని పోలీసులు సూచించారు.

**MSL**

--------------------------------------

**సంక్రాంతి పండుగ రద్దీ**

సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతుల్లకు వెళ్ళే ప్రయాణికులతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి రద్దీగా మారింది.. తెలంగాణలోని ఉమ్మడి, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లోని రహదారుల మీద వేలాది వాహనాల రాకపోకలు పెరగడంతో  టోల్ ప్లాజా ల వద్ద పోలీసులు ప్రత్యేకంగా పెట్రోలింగ్ ఏర్పాటు చేసి వాహనాల రద్దీ నీ, వేగాన్ని నియంత్రిస్తున్నారు.  హైదరాబాద్ నుంచి ఆంధ్ర ప్రదేశ్ వైపు వెళ్లే వాహనాలకు చౌటుప్పల్, నకిరేకల్, దామరచర్ల టోల్ ప్లాజా ల వద్ద రద్దీ కి అనుగుణంగా కౌంటర్లను పెంచారు.

పిటిసి, నల్లగొండ

-----------------------------------

ALL INDIA RADIO : HYDERABAD
REGIONAL NEWS BULLETIN 10TH JAN, 2025
SDP:HR (Released at 16:48) PAGE NO: 01

**FUTURE CITY:** Chief Minister Revanth Reddy said the proposed Future city would be dedicated to service sector and serve as a model of environmental sustainability, achieving net-zero emissions and operating as a pollution-free zone. The announcement was made during the inauguration of the CII National Council meeting at the CII Green Business Centre in Hitech City today. During his address, the Chief Minister described "Telangana Rising" as a vision for a prosperous and innovative State. He announced the construction of a 360-km-long Regional Ring Road (RRR) and plans for a Regional Ring Railway to enhance connectivity. Additionally, the revival of the Musi River will provide 55 kilometres of fresh water flow, catering to Hyderabad's drinking water needs through 2050. Reddy emphasised the importance of making Hyderabad resilient to natural disasters and transforming it into a flood-free city. He said Telangana will establish a dry port with dedicated road and rail links to Bandar Port in Andhra Pradesh, ensuring seamless connectivity and economic growth. MSL 14

**WORKSHOP:** Union Health Ministry in collaboration with Telangana government hosted a two-day national workshop on Non-Communicable Diseases (NCDs). Best practices from Telangana and Tamil Nadu were discussed for strengthening secondary-level NCD clinics and expanding comprehensive screening programs. Dr. Christina Z. Chongthu, Secretary Health, Medical and Family Welfare (HM&FW) department, in her welcome address, gave a brief

about the incidence of NCDs in the State as well outlined the government's strategy for screening and management of NCDs. The establishment of NCD clinics and their integration with T-Diagnostic services is expected to improve the diagnosis rate and follow up rates of diagnosed patients. DESK 10

**MEGA CITY:** Chief Minister Revanth Reddy emphasised the need for a well-designed airport to transform Warangal into a mega city. Chairing a review meeting on land acquisition and related plans for Warangal's Mamunur Airport at the ICCC yesterday, the Chief Minister highlighted the importance of prioritising the airport's development to attract international investments, an official statement said. PN 5



**ASHA:** Asha workers from across the State staged a protest at Jadcherla MLA camp office in Mahabubnagar district today. They were demanding the implementation of a fixed salary of 18,000 rupees and better working conditions. The protest was led by CITU District Assistant Secretary Telugu Sattayya, who called attention to the long-pending issues faced by Asha workers in the State. The workers are seeking fulfilment of promises made by government in its manifesto, urging immediate action. Another key demand is insurance coverage of 50 lakh rupees to Asha workers. PTC/MBBN 8

**NCC:**Director General of National Cadet Corps-NCC Lieutenant General Gurbirpal Singh today inaugurated the Idea and Innovation competition in New Delhi. Addressing the gathering, Gurbirpal Singh noted that the platform will help young cadets to present their ideas and innovations. Gurbirpal Singh added that in various camps the subject matter experts have briefed the cadets and it has also been included in the NCC syllabus. NSD 6

**ACCIDENT:** A serious accident happened in Suryapet district, where a bus carrying passengers from Odisha crashed into a parked sand-laden lorry. The accident took place in the early hours in Ailapuram, Chivvenla mandal in Suryapet district. Four people died on the spot while 17 others were seriously injured. The injured were taken to a local hospital. The bus belonging to a Private Travels, was transporting workers from Odisha and Chhattisgarh to Hyderabad. It hit the parked lorry on the Hyderabad-Khammam National Highway. The bus was moving at high speed, and the cause of the crash is believed to be drowsiness and fog. There were 32 passengers on the bus at the time. After the accident, police arrived at the spot and helped with rescue operations . PTC/SYPT 10

**POLICE:** Cyberabad Police has advised people going to their native villages for the upcoming Sankranti festival, to inform local police station concern about their travel plans. In an advisory issued today, the police advised people to install locks with a central locking system arrange a security alarm system and CCTV camera for their house. For further help they can call local police station or 100 or Cyberabad Police Control Room 9490617100, and WhatsApp number 9490617444. ----MSL 6



**ACB:** Former HMDA Chief Engineer BLN Reddy appeared before the Anti Corruption Bureau officials in connection with the Formula E Race case today. The ACB is investigating the transfer of funds from HMDA to a foreign entity. BLN Reddy has been named as accused three in an FIR filed by the ACB in the case. Former minister KT Rama Rao and Senior IAS officer Arvind, had already been questioned by the ACB. KT Rama Rao reportedly stated that the funds were transferred to the foreign entity under his directions. SHANKAR 7

**EKADASHI:** A large number of devotees thronged temples, particularly temples dedicate to Lord Vishnu, across the State to offer special prayers on the auspicious occasion of Vaikuntha Ekadashi today. The famous hill shrine of Sri Lakshminarasimha Swamy atop the Yadagirigutta saw big crowds of devotees awaiting for their turn to have a darshan of the presiding deity. Thousands of devotees gathered at Vaishnavite temples including Sri Raja Rajeshwari temple in Vemulawada, across the State seeking Uttara Dwara darshan of the deities. Special galleries were set up to facilitate darshan for the devotees. In Bhadradri-Kothagudem district, the Uttara Dwara darshan was held at the Kalyana Mandapam, where the deities were placed near Northern gate. Revenue minister Ponguleti Srinivas Reddy, accompanied by his family, also participated in darshan. Vaikunta Ekadashi was celebrated with great devotion and fervor at Hare Krishna Golden Temple in Banjara Hills and noted Birla temple at Saifabad. PTCs 13

**BJP CANDIDATES**. The State BJP has announced its candidates for Graduate and Teacher MLC election to be held soon. For Nizamabad-Adilabad-Karimnagar-Medak Graduate MLC Candidate Anji Reddy name was announced, for Nizamabad-Adilabad-Karimnagar-Medak Teachers MLC Candidate Malka Komaraiah, Warangal-Khammam-Nalgonda Teachers MLC Candidate Sarvottam Reddy name has been finalized. BJP National President JP Nadda announced the candidates names. The tenure of MLCs Jeevan Reddy, Raghottam Reddy and MLC Narsireddy will end this March. PN 8

**HYDRAA:** Hyderabad Disaster Response and Asset Protection Agency (HYDRAA) today carried out demolitions of illegal structures in Neknampur, Manikonda today in Rangareddy district. The agency demolished lake view villas under construction.PTC/RR 3

**CONFERENCE:** Chief Minister Revanth Reddy is holding Collectors conference at the Secretariat in Hyderabad today. It is understood that Chief Minister may announce an action plan for the implementation of several key welfare schemes, including Rythu Bharosa, issuance of new ration cards, finalisation of beneficiaries for Indiramma houses and Indiramma Atmeeya Bharosa programme. A separate administrative mechanism will be established for the implementation of these four important programmes, to be discussed in detail during the meeting.SDP 7

**HEADLINES**

1. Girijan
2. Chief Minister Revanth Reddy said the proposed Future city would be dedicated to service sector and serve as a model of environmental sustainability, achieving net-zero emissions and operating as a pollution-free zone.
3. Former HMDA Chief Engineer BLN Reddy appeared before the Anti Corruption Bureau officials in connection with the Formula E Race case today.
4. In an accident in Suryapet district four people died while 17 others seriously injured.

**ORDER**

GIRIJAN – FUTURE CITY – ACB –CONFERENCE - WORKSHOP– MEGA CITY –

**BREAK**

HYDRAA- BJP CANDIDATES – ASHA — ACCIDENT – NCC – POLICE – OTHER ITEMS IF ANY…..